## ఏజెంట్‌కు సన్మానం

బదిలీపై వెళ్తున్న ఏజెంట్‌ను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్, నవంబర్ 18 : శ్రీరాంపూర్ ఎస్సార్పీ గ్రూప్ ఏజెంట్‌గా పని చేసి ఆర్జీ-1 ఎస్‌వోటూ జీఎంగా ఉద్యోగోన్నతిపై వెళ్తున్న గోపాల్‌సింగ్‌ను ఎస్సార్పీ-3 గనిపై సోమవారం టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, కేంద్ర కార్యదర్శి పానగంటి సత్తయ్య ఘనంగా సత్కరించారు. అలాగే ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, శ్యాంకుమార్ సన్మానించారు. కేంద్ర కమిటీ నాయకులు సాదుల భాస్కర్, వెంకట్‌రెడ్డి, గంగాధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆన్వేష్‌రెడ్డి, జీ స్వామి, నాయకులు ఉత్తేజ్‌రెడ్డి, మొగిళి, మల్లేశ్, సంతోష్, రవి, కార్తీక్, సిరాజ్ పా, సాయి, తిరుపతిరెడ్డి, నరేశ్, రమణారెడ్డి, రాజేశం పాల్గొన్నారు.

## సింగరేణి రక్షణ బాధ్యత యువతదే

మందమర్రి, నవంబర్ 18 : సింగరేణి ప్రైవేటుపరం కాకుండా కొత్త గనులను కేటాయించేలా వారసత్వ పోరాటాలను కొనసాగిస్తూ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత యువ కార్మికులపైనే ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ అన్నారు. బొగ్గు గనుల వేలాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ మందమర్రి ఏరియాలోని కేకే -5 గనిపై సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం కనకయ్య, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, సీఐటీయూ అధ్యక్షుడు అల్లి రాజేందర్, సీపీఎం నాయకుడు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న ఏసీపీ ప్రకాశ్

దండేపల్లి, నవంబర్18 : అటవీ, పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏసీపీ ప్రకాశ్ పేర్కొన్నారు. దమ్మన్నపేటలో మామిడిగూడెం, దమ్మన్నపేట గిరిజనులకు సోమవారం సాయంత్రం అవగాహన కలిగించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఉదయ్‌కిరణ్, అటవీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నేడు, రేపు అవగాహన కార్యక్రమాలు

నస్పూర్, నవంబర్ 18 : 'జాతీయ ఆరోగ్య మిషన్', 'ఆయుష్మాన్ భారత్'లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల విద్యాధికారులు, సూపర్ వైజర్లు, ఆర్‌బీఎస్‌కే వైద్యులు, ఫార్మాసిస్టులకు కలెక్టరేట్‌లో 19, 20 తేదీల్లో పాఠశాల ఆరోగ్య విద్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి మండలానికి చెందిన మండల విద్యాధికారి, ముగ్గురు ఉపాధ్యాయులు, ప్రతి మండలం నుంచి వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఆర్‌బీఎస్‌కే వైద్యులు, తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.

## చోరీ కేసులో ఒకరి అరెస్ట్

తాండూర్, నవంబర్ 18 : తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పెగడపల్లి గ్రామానికి చెందిన యువకుడు వేల్పుల సిద్ధార్థ అలియాస్ సిద్ధును చోరీ కేసులో సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ కుమారస్వామి తెలిపారు. పెగడపల్లిలోని చిప్పకూర్తి తిరుపతి ఇంట్లో ఆదివారం తాళం పగలగొట్టి 81 గ్రాముల బంగారం చోరీ చేశాడు. తిరుపతి ఫిర్యాదు మేరకు తాండూర్ ఎస్ఐ డీ కిరణ్ కుమార్ కేసును చేధించారు. ఆభరణాలను స్వాధీనం చేసుకొని, సిద్ధార్థను అరెస్టు చేశారు. ఎస్ఐతో పాటు సిబ్బంది మనోహర్, శ్రీనివాస్, మల్లేశ్‌ను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అభినందించినట్లు సీఐ తెలిపారు.

# కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సీసీసీ నస్పూర్, నవంబర్ 18 : జాతీయస్థాయి కరాటే పోటీల్లో సీసీసీ నస్పూర్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి, బహుమతులు సాధించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో ఈ నెల 17న 5వ జాతీయ స్థాయి ఓపెన్ టూ ఆల్ కరాటే, కుంగ్-పూ చాంపియన్‌షిప్ టోర్నీ న్విహించారు. ఇందులో సాధన గ్రీన్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు సింగిల్ కటాస్, టీం కటాస్ స్పారింగ్ విభాగంలో వర్షిణి, శివసాయితేజశ్రీ, అమిత్, అన్విత్ ప్రథమ స్థానంలో, సంజన్‌కుమార్, అమాన్, శివమణి, సాత్విక్, కార్తీకేయ ద్వితీయ స్థానంలో, శుశాంత్, అంజన్‌కుమార్, భగత్, హనురామ్, శ్రీతిక్, సాయిదీక్షిత్, సాయినిహాల్ తృతీయ స్థానంలో నిలిచినటుల కరాటే మాస్టర్ రంగ రమేశ్ తెలిపారు. వీరిని సాధన స్కూల్ చైర్మన్ పెంచాల శ్రీధర్, కరస్పాండెంట్ సంధ్య, ప్రిన్సిపాల్ నాగమణి, పీఈటీ సృజన అభినందించారు.

**స్టార్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ..**

తాండూర్, నవంబర్ 18 : కుంగ్ పూ కరాటే చాంపియన్ షిప్‌లో కటాస్ విభాగంలో బోయపల్లి స్టార్ కరాటే అకాడమీ విద్యార్థులు తుంగడ సాయి విష్ణు (వెండి), మేకల అజయ్ (బంగారు).., అలాగే స్పారింగ్ సీనియర్ బ్లాక్ బెల్ట్ ఏ గ్రూప్ విభాగంలో బోగరాపు కుమార్ (బంగారు), బీ గ్రూప్ విభాగంలో ఎలిగేటి సురేశ్ (బంగారు) గ్రాండ్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. పరిశీలకులుగా రాజు, కుమార్ పాల్గొన్నారు. స్టార్ కరాటే సీనియర్ మాస్టర్ తమ్మడి ప్రసాద్, రమేశ్‌రాజా, సాల్లురి శేఖర్, వెంకటేశ్, మాస్టర్ కూన విష్ణువర్ధన్, కుర్ర సంపత్, బోరె గట్టు, లక్ష్మణ్, హరికృష్ణ, సంతోష్, నరేశ్ అభినందించారు.

**కోటపల్లి విద్యార్థుల ప్రతిభ..**

కోటపల్లి, నవంబర్ 18 : రాష్ట్రస్థాయి కుంగ్ పూ అండ్ కరాటే చాంపియన్ షిప్‌లో ఉషోదయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరాటే మాస్టర్ పట్టెం తిరుపతి తెలిపారు. ఏ గ్రూప్ కటాస్ విభాగంలో చందన్ (వెండి), జీ రిత్విక్ (కాంస్య).., బీ గ్రూప్ కటాస్ విభాగంలో అయాన్ (వెండి), సందీప్ (కాంస్య).., సీ గ్రూప్ కటాస్ విభాగంలో దిలీప్ (కాంస్య) విజయం సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు అభినందించారు.

సీసీసీ నస్పూర్ : బహుమతులు సాధించిన విద్యార్థులు



తాండూర్ : బహుమతి అందజేస్తున్న మాస్టర్లు

కోటపల్లి : విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

# కోత దశలోనే యంత్రాలు వినియోగించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 18 : వరి పూర్తి కోత దశకు వచ్చిన తర్వాతనే యంత్రాలు వినియోగించి కోయించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ రైతులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి వ్యవసాయ, సహకార, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖల అధికారులు, హార్వెస్టర్ వాహనాల యజమానులతో వరి కోతలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రానికీ వెళ్లి రైతులకు తగు సూచనలు అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సహకార శాఖ అధికారులు భిక్కు, రబ్బాని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు, హార్వెస్టర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

# మల్యాల గిరిజనులకు అవగాహన

జన్నారం, నవంబర్ 18 : కవ్వాల్ టైగర్ జోన్‌లోని అడవుల్లో గల మల్యాల గ్రామ గిరిజనుల తరలింపుపై మంచిర్యాల డీఎఫ్‌వో శివ్ అశిష్ సింగ్ ఆధ్వర్యంలో కుల పెద్దలు, యువకులకు అవగాహన కల్పించారు. కవ్వాల్ అడవుల్లోకి పెద్ద పులి రావడానికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రతి కుటుంబానికీ కావాల్సిన సౌకర్యాలను కల్పించిన తరువాతను అన్ని కుటుంబాలు తరలి రావాలని వివరించారు. రేంజ్ ఆఫీసర్ సుష్మారావు, ఎంపీవో జలెందర్, అర్ఐ బానుచందర్, ఎల్లాం, ఎఫ్ఎస్‌వో హన్మంతరావు, రహీముద్దీన్, మహేశ్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఎఫ్‌వో శివ్ అశిష్ సింగ్

# సప్తాహం సంపూర్ణం

భజన చేస్తున్న భక్తులు

చెన్నూర్ టౌన్, నవంబర్ 18 : చెన్నూర్ పట్టణంలోని జగన్నాథాలయంలో సప్తాహ కార్యక్రమం సంపూర్ణమైంది. వారం రోజుల పాటు 24 గంటలు నిరంతరంగా భజనలు చేశారు. వివిధ భజన బృందాలు విడుతల వారీగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సప్తాహం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిలో పురవీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మోహనాచారి, అనీల్ చారితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

కాసిపేట, నవంబర్ 18 : కాసిపేట మండలం ముత్యంపల్లి శివారులోని గుండ్లపాడ్ చిన్న గుట్టను మట్టి తవ్వకాలతో విధ్వంసం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక ప్రజా స్పందన కన్వీనర్ సిలోజు మురళి కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం వినతి పత్రం అందించారు. గతంలో సింగరేణి యాజమాన్యం చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు గుట్ట నుంచే అక్రమంగా మట్టి తవ్వకాలు చేయగా, తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అప్పటి తహసీల్దార్ నిలిపివేశారన్నారు. ప్రస్తుతం రైల్వే పనులకు మట్టిని తరలిస్తున్నారని పేర్కొన్నారు. తహసీల్దార్, భూగర్భ శాఖ అధికారుల నుంచి అనుమతులు ఉన్నాయని సంబంధిత వ్యక్తులు దబాయిస్తున్నారని తెలిపారు. గ్రామ సభ ద్వారా ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకోవాలని, సొంత నిర్ణయింతో అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్కే-7 బీసీ సంక్షేమ సంఘం కమిటీ

శ్రీరాంపూర్, నవంబర్ 18 : శ్రీరాంపూర్ ఆర్కే-7 గనిపై సోమవారం నిర్వహించిన సింగరేణి కాలరీస్ బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో కేంద్ర నాయకులు ముస్కె సమ్మయ్య, కే వీరభద్రయ్య, కిషన్‌రావు, అశోక్ నూతన కమిటీని నియమించారు. కన్వీనర్‌గా తాళ్ల ఫల్లి పవన్, కన్వీనర్‌గా గుర్రాల మహేందర్ నియమితులయ్యారు. నాయకులు మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు బద్రి బుచ్చయ్య, సదానందం, గండి సతీశ్, పీ రాజేందర్, మారుతి, రవీందర్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కోటపల్లి, నవంబర్ 18 : మండలంలోని మల్లంపేటలో సోమవారం గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యతపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కోటపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బీమా పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజేశ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అన్వేష్, బ్యాంక్ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు..

## కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాద బీమా

మందమర్రి, నవంబర్ 18 : సింసగరేణిలోని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నట్లు మందమర్రి ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్ తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో జీరో ఎక్కౌంట్ తీసుకోవాలన్నారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, శాంతిఖని ఏజెంట్(డీజీఎం) ఖాదీర్ పాషా, సివిల్ ఎస్ఈ రాము, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి గిరిజనాభివృద్ధి శాఖ అధికారి బాధ్యతలు

నస్పూర్, నవంబర్ 18 : జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ ఇన్‌చార్జి అధికారిగా అంబాజీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అంబాజీ ప్రస్తుతం నిర్మల్ జిల్లా గిరిజనాభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## పిచ్చికుక్క దాడిలో చిన్నారికి గాయాలు

నెన్నెల,నవంబర్ 18 : మండల కేంద్రంలోని పుప్పాల రాజేశ్ కూతురు చిట్టిపై పిచ్చి కుక్క దాడి చేసి గాయపర్చడంతో తీవ్రగాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం దుకాణాకి వెళ్తుండగా అటుగా వచ్చిన పిచ్చికుక్క దాడిచేసింది. వెంటనే చిట్టిని ఆసుత్రికి తరలించి చికిత్స చేయించారు. నాలుగు రోజుల వ్యవధిలో పది మందికి పైగా కుక్కల దాడిలో గాయాలపాలయ్యారు.